ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథ

# స్వర్గాదపి గరీయసి

-డా. భాగవతుల సీతాకుమారి

"మనం ఇండియా వెళ్ళిపోదాం బాబా!"

అకస్మాత్తుగా భార్గవి అన్న మాటలకు ఆశ్చర్యపోయారు భరద్వాజ్.

"ఏమ్మా! అలా అంటున్నావు? ఇక్కడ బాగానే ఉన్నాం కదా! హాయిగా ఉన్న మనం ఈ దేశం విడిచి మళ్ళీ ఇండియాకెందుకు తల్లీ వెళ్లడం.."

"హాయి... అసలు హాయి అన్న పదానికి నిర్వచనమేమిటి బాబా? మనం నిజంగా సంతోషంగా ఉన్నామా లేక అలా ఉన్నట్టు నటిస్తున్నామా?"

భార్గవి మాటలు ఈరోజెందుకో వింతగా అన్పిస్తున్నాయి. ఆ ధోరణి చూస్తే మాత్రం మామూలుగా మాట్లాడుతూన్నట్టనిపించలేదు.

చాలారోజులుగా ఏదో దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి అది నాకు చెప్పడానికి ప్రయత్నిస్తున్నట్టనిపించింది. మాటల్లోని దృఢత్వం చూస్తే నన్ను ఒప్పించడానికి చేస్తున్న ప్రయత్నం అనే కంటే శాసిస్తున్నదేమో అనిపించింది.

భార్గవి తన మాటలను కొనసాగించింది.

"మనం మన దేశాన్ని విడిచిపెట్టి ఇక్కడికి వచ్చిందెందుకు బాబా! ధనార్జన కోసమే కదూ? డాలర్లు మనల్నిక్కడికి రప్పించాయి. కాదనగలమా? కావలసినంత సంపాదించాం. కొన్ని తరాల వరకూ కూర్చుని తిన్నా తరగనంత సంపాదించాం.

అదంతా అనుభవించగలిగినన్నాళ్లు మనం బ్రతికి ఉంటామా? ఎవరికోసమో... ప్రస్తుతం లేని..ఎప్పుడో రాబోయే వారికోసం దాచి ఉంచడం ధర్మమా?

చుట్టూ అవసరాలు తీరక అల్లాడిపోతూన్న ప్రజలకు అందకుండా ఈ విధంగా అందరూ దాచేస్తూంటే ఇంక ప్రపంచంలో సుఖశాంతులెలా నెలకొంటాయి బాబా?"

భార్గవి మాటలకు మరింత ఆశ్చర్యం కలిగింది. నోరు మెదపకుండా తరువాత ఏం చెబుతుందో విందామన్న కుతూహలంతో అలాగే వింటూండిపోయారు ఆయన.

"మనం ఇండియాకి వెళ్ళిపోయి మన ఊళ్ళో ప్రశాంతంగా బ్రతుకుతూ పదిమందికీ ఉపయోగపడేలాగ ఈ ధనాన్ని సద్వినియోగం చేద్దాం"

సరే అనకపోతే ఊరుకునేలా లేదు.

నిదానంగా అసలు విషయం తెలుసుకుందామని అప్పటికి ఊరుకున్నాడు భరద్వాజ్. మౌనాన్ని అర్ధాంగీకారంగా తీసుకున్నట్టుంది. శాశ్వతంగా ఇండియా వెళ్ళిపోవడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చకచకా చేసేసింది. అనుకున్నది ఆచరించి తీరవలసిందే అన్న ధోరణిలో భార్గవి పట్టుదల భరద్వాజ్‌కి తెలియనిది కాదు.

"ప్రస్తుతం వెళ్ళి కొన్నాళ్ళుండి తిరిగి వద్దాం. అప్పుడు నెమ్మదిగా ఆలోచిద్దాం. తర్వాత ఏం చేద్దామన్న విషయం గురించి అప్పుడు నిర్ణయిద్దాం.

మరీ అంత తొందరపాటుతో నిర్ణయాలు తీసుకోవడం అంత మంచిది కాదేమో తల్లీ!"

"లేదు బాబా! ఈ భోగభూములలో మళ్ళీ అడుగుపెట్టే ప్రసక్తే లేదు. మనం మనదేశానికి వెళ్ళిపోతున్నాం శాశ్వతంగా... అంతే"

ఆ మాటకింక తిరుగులేదు. మధ్యమధ్యలో ఏ మూడేళ్లకో, నాల్గేళ్లకో ఒకసారి వెళ్లడం, ఓ నెలో, రెండునెలలో గడిపి తిరిగి అమెరికా వచ్చెయ్యడం జరుగుతూంది ఇన్నాళ్ళు. దాదాపు మూడు దశాబ్దాల నుంచి అమెరికాలోనే ఉన్నారు. శాశ్వతంగా ఉండిపోతామనే అనుకున్నారు. కానీ ఈ అనుకోని మలుపు యొక్క ఫలితమెలా ఉంటుందో ఊహించలేకపోతున్నారు. మనం కోరకుండా ఏ ప్రయత్నం చెయ్యకుండా వాటంతటవే కలిగే అవకాశాలు, మార్పులు, భగవంతుని నిర్ణయాలనుకునే మనస్తత్వం ఆయనది.

సరేకానీ జీవితపు చరమాంకంలో పుట్టిన గడ్డమీద కాలం గడపగలగడం కూడా తన మంచికే వచ్చిందేమో అనుకున్నారాయన.

* * *

"ఒరేయ్ రఘురాం... త్వరగా రారా! దయ్యాల మేడలో దీపాలు వెలిగాయిరా! మళ్ళీ కొన్నాళ్ల పాటు మనకు సందడే...సందడి" అంటూ బైటి నుంచి కేకలు పెడుతున్న రాజు గొంతువిని పరుగెట్టుకొచ్చాడు రఘురాం.

నిజంగానే దూరంగా ఉన్న ఆ పెద్ద మేడలో విద్యుద్దీపాలు బ్రహ్మాండంగా వెలిగిపోతున్నాయి. ప్రతిసారిలాగా కాకుండా ఏదో కొత్తగా అనిపించింది వాళ్లిద్దరికీ.

"ఇదివరకెప్పుడూ ఇన్ని దీపాలు వుండేవి కావు కదూ?" అన్నాడు రాజు.

"అవునురా...ఈసారేమిటో తమాషాగా ఉంది కదూ!"

"నీ నాన్చుడు వ్యవహారం నాకు నచ్చదు. రేపు తొందరగా లేచి తయారుగా ఉండు. నేనొస్తాను. ఇద్దరం కలిసి వెళ్ళి కనుక్కుందాం సరేనా?"

ఊళ్ళో ఏం జరిగినా ముందు రాజు నోటీసులోకి వస్తుంది. ఆ తరువాతనే అందరికీ తెలిసేది. వయసు పన్నెండేళ్ళే అయినా ఆ పిల్లవాడి ప్రవర్తన, ఆసక్తీ చూస్తే మాత్రం అందరికీ ముచ్చటగానే ఉంటుంది.

ఆ రాత్రి తిరగనట్లనిపించింది. ఎన్నిసార్లు గడియారం కేసి చూసినా ముళ్ళు చకచకా తిరగడం లేదేమో అనిపించింది రాజుకి. కాలగమనమెప్పుడూ ఒకే తీరుగా ఉంటుందని, ఎవరికోసమో త్వరగా లేక మరెవరినో ఏడిపించాలని మెల్లగా తిరగదు కాలం అన్న సత్యం తెలుసుకోగలిగే వయసు కాదు రాజుకి.

ఉత్సాహం ఉరకలు వేస్తూన్నా తెల్లవారందే ఇంట్లోంచి కాలు బైటపెడితే నాన్న కాళ్ళు విరక్కొడతాడన్న విషయం మాత్రం మర్చిపోలేదు రాజు. ఎలాగైతేనేం ఎట్టకేలకు తెల్లవారింది.

"హమ్మయ్య!" అనుకుంటూ గబగబా కాలకృత్యాలు తీర్చుకుని-

"అమ్మా!నేను రఘురాం వాళ్ళింటికి వెళుతున్నాను. వాడు అర్జెంట్‌గా రమ్మన్నాడు. ఆలస్యమైనా గాబరా పడద్దు" అంటూనే వీధిలోకి పరుగెత్తాడు.

ఇలాంటి విషయాలు అమ్మకే చెప్పాలి. నాన్నగారికి కాదు అన్నది బాగా తెలుసు రాజుకి. సెలవులే కదా అని నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది రాజేశ్వరి.

రఘురాం అప్పటికే తయారుగా ఉన్నాడు. ఇద్దరూ బైలుదేరారు.

ఊరికి దూరంగా ఐదెకరాల స్థలంలో విశాలంగా బోలెడన్ని చెట్లతో చూసేవారికి ఈర్ష్య కలిగించేలా ఉంటుంది ఆ మేడ.

మూడంతస్థులతో, విశాలమైన గదులతో చక్కని గాలి వెలుతురులతో ఎంతో బాగుంటుంది.

కాకపోతే ఎక్కువరోజులు మూసి ఉండడం వలన కొంత కళ తగ్గినట్టయింది. బైట ఉన్న అవుట్‌హౌస్‌లో ఉంటూ, తిరపతయ్య-మంగమ్మలు ఆ భవనాన్ని ఎంతో శ్రద్ధా భక్తులతో చూస్తుంటారు. అలసట, బద్ధకం అన్న పదాలు వారి నిఘంటువులో లేవు.

ఎప్పుడు ఎవరు పలకరించినా చక్కగా నవ్వుతూ బదులు పలికేవారిని చూస్తే అందరికీ ఇష్టమే.

చిన్నపిల్లలు ఎవరు కనబడినా, వారితో మాట్లాడే అవకాశం కలిగినా ఇక వారి ఆనందానికి హద్దులుండవు. బహుశా పిల్లలు లేని కొరత వారినలా ప్రవర్తించేలా చేస్తుందేమో!

పరుగులాంటి నడకతో నడుస్తున్న రఘురాం, రాజుల మనసులు వారికంటే ముందు ఆ మేడ గురించిన ఆలోచనలతో కొత్త విషయాలు తెలుసుకోవాలన్న కుతూహలంతో అక్కడికి చేరుకున్నాయి.

"తాతా!...ఓ తాతా!...ఎక్కడున్నావ్? అర్జెంట్‌గా రా తాతా!..." ఓ పొలికేక పెట్టాడు రాజు.

కేక విని దానికోసమే ఎదురు చూస్తున్నట్టు గబగబా పరుగెత్తుకొచ్చాడు తిరుపతయ్య.

"వచ్చావా రాజా బాబూ! రఘురాం బాబుని కూడా తీసుకొచ్చేశావా? బోలెడన్ని విశేషాలు చెప్పాలి మీకు.. రండి రండి" అంటూ ఆప్తబంధువుల్లాగ లోపలికి తీసుకెళ్లాడు వాళ్లని.

"తాతా! మీ యజమాని వస్తున్నారా? ఎన్నాళ్ళుంటారీ సారి? బొమ్మలు, చాక్‌లెట్లు, కథల పుస్తకాలు అన్నీ తెస్తారా? నీకు ముందు గానే చెబుతున్నాను తాతా, మంచి మంచివి నాకివ్వాలి... తెలిసిందా? లేకపోతే ఊరుకోను జాగ్రత్త!"

రాజు మాటలు విన్న తిరపతయ్యా నవ్వుకుంటూ "బాబూ! ఈసారి



అయ్యగారు వచ్చేది కొన్ని రోజులుండి వెళ్ళిపోవడానికి కాదు, ఇంక ఎప్పటికీ ఇక్కడే ఉండిపోతారు'' అని చెప్పాడు.

"అలాగా...''

"మళ్ళీ తిరిగి అమెరికా వెళ్లరా తాతా?'' ఈసారి రఘురాం అడిగాడు.

"లేదు బాబూ ఇక్కడే ఉండిపోతారు. అందుకే ఇల్లు మొత్తం చక్కగా బాగు చేయించి, రంగులు వేయించి అన్ని వసతులు ఏర్పాటుచేయమని కబురంపారు''

"ఎప్పుడొస్తున్నారు తాతా?'' రాజుకి అన్నీ వెంటనే తెలియాలి. అంతా గబగబా జరిగిపోవాలి. నిదానం అన్న పదం తెలియదు ఆ పిల్లవాడికి.


"ఇవాళ్టికి పదవరోజొస్తారన్నమాట!'' వేళ్ళు లెక్కపెట్టుకుంటూ చెప్పాడు తిరపతయ్య.

"అబ్బ!...ఇంకా పదిరోజులా? మరి నిన్నట్నించే అన్ని లైట్లు వేశారెందుకు? ఇవాళే వస్తున్నారేమో అనుకున్నాను''



## గొప్పతనం

మారుతున్న పరిస్థితులకి తగ్గట్టుగా హీరో, హీరోయిన్‌లు తమ వైఖరిని మార్చుకుంటుంటారు. ఎప్పుడూ సినిమా షూటింగ్‌లంటూ బిజీగా ఉండే తారలు అప్పుడప్పుడు కొత్తదనం కోసం పరితపిస్తుంటారు. ఇప్పుడు శిల్పాషెట్టి తన పంథాని మార్చుకుంది. కొత్త ఆలోచనలతో అందరిదృష్టిలో పడాలనుకుందో ఏమో గానీ సర్కస్‌లలో జంతువుల వినియోగాన్ని ఆపుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. జంతు హింస, మితిమీరిన వినియోగం గురించి ఆందోళన చేస్తూ జనాన్ని చైతన్యం చేస్తున్న పెటా వారి కోసం ఆమె ఈ విజ్ఞప్తి చేస్తోంది.




"టైమెక్కువ లేదు కదా బాబూ! అందుకని రాత్రింబగళ్ళు పనిచెయ్యాలి. చిన్నచిన్న మరమ్మత్తులు చేయించాలి. రేపటితో అవి అయిపోతాయి. ఎల్లుండినుంచి రంగులు అవీ వేయించాలి కదా!''

"పదిరోజుల తర్వాత వస్తాంలే'' అంటూ వెళ్ళబోతూన్న రాజు కంఠంలో కొంత నిరుత్సాహం ధ్వనించింది.

"బాబూ కాసిన్ని పళ్ళు తీసికెళ్లరూ?'' ఆప్యాయంగా అడిగాడు తిరపతయ్య.

పిల్లలిద్దరూ గబగబా వెనక్కు వచ్చి తాత ఇచ్చినవి తీసుకుని బయలుదేరారు.

వారి చిన్ని బుర్రల్లో కొత్త ఊహలు చోటుచేసుకున్నాయి.

మొత్తం మీద అనుకున్నరోజు వచ్చింది. నాలుగు కార్లు, రెండు వ్యాన్లు ఒకేసారి ఊళ్ళోకి రావడం అదే మొదటిసారి. పనులు మానేసుకుని అంతా ఆసక్తిగా చూడసాగారు.

రెండు మూడు గంటల తర్వాత కొంత సద్దుమణిగింది. సాయంకాలం అయ్యేసరికి తిరపతయ్య ఊళ్ళో పెద్దలందరి దగ్గరకు వెళ్ళి మరునాటి ఉదయం పదిగంటలకి అందరినీ బంగళాకి రమ్మన్నారని, భోజనాలక్కడేనని భరద్వాజ్‌గారు చెప్పి రమ్మన్నారని విషయాన్ని వివరించాడు. ఇదివరకెప్పుడూ ఇటువంటి పిలుపు రాలేదు. అందుచేత కొందరు ఆశ్చర్యపోయారు. మరికొందరు కుతూహలపడ్డారు.

★ ★ ★

పదిగంటలకి కొంచెం ముందుగానే ఊరి పెద్దలందరూ వచ్చేశారు. పదికొట్టడం, భరద్వాజ్‌గారు హాల్లోకి అడుగుపెట్టడం ఒకేసారి జరిగాయి. అందరూ గౌరవపూర్వకంగా లేచి నిలబడ్డారు. నమస్కార ప్రతి నమస్కారాల అనంతరం-

"మీరందరూ నా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు కృతజ్ఞుడ్ని. ఈసారి ఇక్కడ ఉండిపోవడానికే వచ్చాం. ఇక మీదట మీలో ఒకడిగా మీమధ్య బ్రతకాలనుకుంటున్నాను'' భరద్వాజ్‌గారి మాటలు, ఆ కలుపుగోలుతనం అందర్నీ ఆకట్టుకున్నాయి.

"ఇక్కడొక పెద్ద హాస్పిటల్ కట్టాలని, జూనియర్ కాలేజీ, వృద్ధుల కోసం ఒక వసతి గృహం వంటివి ఏర్పాటుచేయాలని మా అమ్మాయి అభిప్రాయం. అసలీ విధంగా వచ్చి ఇక్కడే స్థిరపడాలన్నది మా అమ్మాయి పట్టుదల వలనే అని చెప్పడానికి నేనెంతగానో గర్వపడుతున్నాను. నాడు నా ఇల్లాలు పట్టుబట్టడం వలన విదేశాలకు వెళ్లిపోయాం. నేడు అమ్మాయి వలన తిరిగి వచ్చాం. మిగిలిన విషయాలు మా అమ్మాయి చెబుతుంది'' అంటూ వెనుదిరిగి చూశారు.

సరిగ్గా అదే సమయానికి పక్క గదిలోంచి కర్టెన్ తొలగించి ఒక యువతి హాల్లోకి ప్రవేశించింది.

అందరి కళ్ళు అటు చూశాయి.

పచ్చని మేలిమి బంగారుఛాయ. నాజూకుగా పొడుగ్గా ఉంది. గ్రేకలర్‌కి, పింక్ బోర్డరున్న వెంకటగిరి చీర, కొట్టొచ్చినట్టున్న బొట్టు, ఒంటిపేట గొలుసు. ఒక చేతికి రెండుగాజులు, మరొక చేతికి రిస్ట్ వాచీతో హుందాగా నడిచి వస్తూంటే అందరికీ సదభిప్రాయం కలిగింది.

అందరికీ నమస్కరించి తండ్రి ప్రక్కన తనకై కేటాయించిన కుర్చీలో కూర్చుంది.

"మా అమ్మాయి డాక్టర్ భార్గవి. గైనకాలజిస్టు. నన్ను మీ దగ్గరికి లాక్కొచ్చింది. ఓ పెద్ద ప్రణాళికతో మీ ముందుకొచ్చింది. ఆ ప్రణాళిక అమలు జరగడానికి మీ అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం. మిగతా విషయాలు మా భార్గవే, నాకంటే చక్కగా వివరించగలుగుతుంది'' తన పాత్ర

ముగిసినట్టుగా ఆయన మౌనం వహించారు.

"బాబా!..."

భార్గవి పెదవి విప్పి పలికిన తొలి పలుకు వింటూనే వచ్చినవారిలో మొదటినుంచి అక్కడే ఉన్న ఇద్దరు ముగ్గురు ఆశ్చర్యపోయారు. భరద్వాజ్‌గారికేసి ప్రశ్నార్థకంగా చూశారు.

అది గమనించిన తండ్రీ బిడ్డలిద్దరూ చిన్నగా నవ్వుకున్నారు.

"రామచంద్రయ్యగారూ! మీ ఊహ సరియైనదే. భాష మారింది, సంస్కారం పెరిగింది. విద్యాబుద్ధులు నేర్చింది. అనుక్షణం ఇతరులకు సహాయపడాలన్న తపన తప్ప తన గురించి అసలు ఆలోచించదు మా భార్గవి"

"బాబా!..." భార్గవి వారించబోయింది.

"కాని మారనిదల్లా ఈ బాబా అన్న పిలుపు ఒక్కటే. అలా పిలిచి ఉండకపోతే మీరంత త్వరగా గుర్తించలేకపోదురు. అంతేకాదు నేను చెప్పినా నమ్మలేకపోదురు. అవునా?"

భరద్వాజ్ గారన్నది అక్షరాలా నిజం.

"బాబా!..మీరుమధ్యలో మాట్లాడకూడదు. తెలిసిందా? అసలే ప్రయాణపు బడలిక. నీరు,గాలి, వాతావరణం అంతా మారింది. మీరు ఎక్కువ స్ట్రెయిన్ అవ్వడానికి నేనొప్పుకోను"

"ఒకే అలాగే కానీయమ్మా"

"పెద్దలందరికీ నమస్కారం. మీ అందరి ఆశీస్సులు కావాలి నాకు. అదే నాకు, నేను చేపట్టబోయే బృహత్కార్యానికి శ్రీరామరక్ష. నేను సాధించాలనుకున్నదానిని గురించి వివరించే ముందు మనందరికీ తెలిసిన కొన్ని ముఖ్యమైన విషయాలను మీ ముందుంచుతాను. అటుపిమ్మట మీరు అనుమతిస్తే అప్పుడు తరువాత విషయాలు చర్చిద్దాం.

మన వారందరూ తమ బిడ్డల్ని డాక్టర్లో, ఇంజనీర్లో చేసెయ్యాలని కలలు కంటున్నారు. అందుకోసం తమ స్థితిగతుల్ని లక్ష్యపెట్టకుండా పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు ఆరాటపడుతున్నారు. తమకున్నదంతా ఫణంగా పెట్టి వారిని అందలమెక్కించాలని ప్రయత్నిస్తున్నారు. అందుకు తగ్గట్టుగా నేటి యువత కూడా అంతటితో తృప్తిపడక ఉన్నతవిద్యకై విదేశాలకు ఎగబడుతున్నారు.

అక్కడ ఉద్యోగాలు వస్తే కానీ డాలర్ల గలగలలు వినిపించవు. భోగాలు అనుభవిస్తూ దర్జాగా బ్రతికే అవకాశం కలగదు. అంతవరకూ బాగానే ఉంది. ఏదో అర్థలాభం కోసం పాటుపడుతున్నారని సరిపెట్టుకోవచ్చు. కానీ అది అంతటితో ఆగడం లేదు.

అక్కడ కొన్ని సంవత్సరాలు గడిపిన తర్వాత తాము పుట్టి పెరిగిన దేశం, ఆచార వ్యవహారాలు వారికి నచ్చడం లేదు.

"అబ్బ ఇక్కడ మనుషులంటే ఎలా ఉంటున్నారో? ఎంత డర్టీగా ఉంది ఇక్కడి వాతావరణం" లాంటి కువిమర్శలు చేస్తున్నారు. ఒకసారి ఆ భోగభూములలో నివశించిన వారికి ఈ కర్మభూమి మహిమ తెలియదు"

"మీరు చక్కగా, సూటిగా ప్రశ్నించారు. దెబ్బతగిలి బొప్పి కడితే తప్ప నొప్పి ఎంత బాధాకరమో మనకి తెలియదు. అదీకాక నేనిక్కడినుంచి వెళ్లినప్పుడు నా వయసు మరీ చిన్నది కావడంతో నాకేమీ తెలియలేదు. ఇతరుల దయతో బ్రతికేవారికి తమకంటూ ప్రత్యేకమైన అభిప్రాయాలు ఉండవు. ఉండకూడదు.

నలుగురితో కలిసి మాట్లాడుతున్నప్పుడు నవ్వుతూ ఆనందాన్నంతా తామే అనుభవిస్తున్నట్లు కనబడే ఎంతమందో లోలోన ఎంతగా కృంగిపోతున్నారో చెప్పలేం.

సిరి వంటరిగా రాదు. మందీమార్బలంతో పాటూ వస్తుందంటారు. ఇక్కడ మనం సిరి వెంట వ్యసనాలు కూడా వస్తాయనుకుంటే సరిపోతుందేమో! అటువంటి జీవితాలను చూస్తే విరక్తి పుడుతుంది.

చివరికి మనశ్శాంతికోసం పరుగులెట్టడం ప్రారంభిస్తారు. అందరూ ఇలాగే ఉన్నారనడానికి ఎంత మాత్రం వీలులేదు.

దీనికి భిన్నంగా ఉండేవారు మరికొందరు. వారు వృత్తిరీత్యా విదేశాల్లో ఉన్న తమ సంస్కృతిని, ఆచార వ్యవహారాల్ని, కటుబొట్టు తీరుతెన్నుల్ని సలక్షణంగా కాపాడుకుంటున్నారు. తమ భాషని ఎంతగానో గౌరవిస్తున్నారు. తమ బిడ్డలకు అన్నీ సక్రమంగా బోధిస్తున్నారు.

ఇటువంటివారు తెలుగువారు కనబడితే వారంతా తమ ఆత్మబంధువులేనన్నంత సంబరపడిపోయి వారిని తమ ఇంటికి ఆహ్వానించి గౌరవించి ఆనందిస్తున్నారు. మంచిచెడూ అన్ని ప్రాంతాలవారిలో, అన్ని విషయాలలోను ఉంటాయి.." కొంతసేపు ఆగింది భార్గవి.


ఈలోపల తిరపతయ్య అందరికీ, టీ, బిస్కట్లు తెచ్చి ఇచ్చాడు. అది అయిన తరువాత భార్గవి తిరిగి మాట్లాడడం మొదలుపెట్టింది.

"నా బాధల్లా ఒక్కటే! ఇక్కడ పుట్టి పెరిగినవారి తెలివితేటలు, ప్రజ్ఞాపాట

## బెండకాయతో బోలెడు లాభాలు

బెండకాయ తింటే లెక్కలు బాగా వస్తాయని, ఇవి తింటే నాలుక మొద్దుబారుతుందని పెద్దవాళ్లు చెప్పడం వింటూంటాం. నిజంగానే బెండకాయ మంచిది. ప్రపంచంలో ఎవరికీ ఇష్టంలేని మొదటి పది కాయగూరల్లో బెండకాయ ఉండదని అంటారు. ఆ మాట నిజమే. దీని జన్మస్థలం ఆఫ్రికా అయినా భారతదేశం, యూరప్‌ల వంటకాలలో అభిమానపాత్రమైంది. చాలా దేశాలలో బెండకాయ ఆదరణ పొందింది. రకరకాల వంటల తయారయ్యే బెండకాయలో కొన్ని ప్రాంతాలలో పచ్చళ్లు కూడా తయారు చేస్తారు. బెండకాయలో కాలరీలు తక్కువ ఉండడంవలన కొవ్వు పదార్థాలు నిల్. విటమిన్ బి,సిలు పుష్కలంగా ఉంటాయి. ఎక్కువసేపు వండడంవలన బెండకాయలో న్యూట్రియెంట్స్ తగ్గిపోతాయి. సాధ్యమైనంతవరకూ తక్కువ సమయంలోనే ఉండాలి. బెండకాయలో ఉండే పీచు పదార్థాలు బ్లడ్‌షుగర్ సరిగ్గా ఉంచడంలో సహాయం చేస్తుంది. అన్నకోశంలో మంచి బాక్టీరియా పెరగడానికి దోహదం చేస్తుంది. కొలెస్ట్రాల్, టాక్సిన్స్, జైల్ ఏసిడ్స్ లాంటి ప్రమాదకర పదార్థాలు రక్తంలో కలవకుండా అడ్డు పడుతుంది. ఇంత సహాయం చేసే బెండకాయను తరచుగా తింటే ఆరోగ్యం ఆనందంగా మారుతుంది.

-ఎస్సార్



వాలు ఇక్కడి వారికి ఉపయోగపడకుండా పోతున్నాయి. వీధికి నలుగురు డాక్టర్లుండి ఎవరికీ కోరుకున్నది సరిగ్గా అమరకపోయినా పట్నవాసానికే ఇష్టపడతారు కానీ స్వంతలాభం కొంత మానుకుని పరులకింత మేలు చేద్దామన్న ఉద్దేశ్యమే ఉండడం లేదు. స్వార్థం పెరిగిపోతోంది..''

"ఇప్పుడు హఠాత్తుగా మీకివన్నీ కనబడ్డాయా...?'' ఒకతను అడిగాడు.

భార్గవి ముఖంలో చిరునవ్వు కదలాడింది. ఆ నవ్వులో జీవం లేదు.

"యాంత్రికంగా పనిచేసుకుపోవడం తప్ప లోతుగా ఆలోచించే అలవాటు లేని నాకు గత ఏడాది జరిగిన సంఘటన కనువిప్పు కలిగించాయి. ఒక్కగా నొక్క బిడ్డగా పుట్టి, గారాలపట్టిగా పెరిగిన మా అమ్మ, అందంగా హాయిగా నవ్వుల వంటగా తిరిగే మా అమ్మ, దుఃఖమంటే ఏమిటో తెలియని మా అమ్మ, ఒక రోడ్డు ప్రమాదానికి గురై మేమెవరం దగ్గర లేకుండా కన్నుమూసింది. మా తమ్ముడూ, మరదలు ప్లేన్ క్రాష్‌లో కనుమరుగయ్యారు. ఈ రెండు సంఘటనలు నన్ను కలిచివేసాయి'' కంఠం గద్గదమయింది.


## చీమల పోషణ

ఏదో ఒకటి నోటిలో వేసుకుని ఇక చాలనుకుంటే సరిపోదు. తీసుకునే ఆహారం సమతౌల్యంగా ఉండాలి. అప్పుడే శరీరానికి సరైన పోషణ లభిస్తుంది. ఆకుపచ్చని మొక్కలు తమ పోషణ తామే జరుపుకుంటాయి. జంతువులు మాత్రం ఇతర జీవులపై ఆధారపడతాయి. ఇతర జీవులతో కలసి జీవించడంలో మొక్కలు ఎంతో ప్రత్యేకత చూపుతాయి. కొన్ని మొక్కల్లో చీమలవల్ల పోషణ జరగడం ఆశ్చర్యం కలిగించక మానదు. హిడ్నోఫైటమ్, మిర్మికోడియా మొక్కలు దుంప కాండలలో ఇరిడోమైరెక్స్ ప్రజాతికి చెందిన చీమలు ఆవాసాన్ని ఏర్పరచుకుంటాయి. డోమ్‌షియా అనే ప్రత్యేక అరలలో చీమలు నివశిస్తాయి. చీమలు వాటి వ్యర్థ పదార్థాలతో దుంప లోపలి ఖాళీ ప్రదేశాన్ని నింపుతాయి. రేడియో ధార్మిక పదార్థాలతో చేసిన పరిశోధనలలో చీమల వ్యర్థ పదార్థాల నుండి పోషక అయాన్లు మొక్క కణజాలాలలోకి రవాణా అవుతాయని తెలిసింది. కోడానాన్థి క్రాస్పిఫోలియా అనే వృక్షోపజాతి మొక్కను చీమల గూడువద్ద ఉంచినప్పుడు అది తొందరగా పెరగడం గమనార్హం.

## ఛాంపియన్ డైవర్

పక్షులలో అంటార్కిటిక్‌లోని ఎంపెరర్ పెంగ్విన్ ఛాంపియన్ డైవర్. ఈ పక్షి 200 మీటర్లు లోతుగా నీటిలో నిశ్చింతగా ఉంటుంది.

-డా.నమ్మెట




"అయ్యో పాపం! ఇంత దారుణం జరిగిందా? మాకు తెలియనే తెలియదు. భరద్వాజ్‌గారూ! మీరెలా తట్టుకున్నారో పాపం!'' కృష్ణమూర్తిగారన్నదానికి

"విధి ఆడిన వింత నాటకంలో వారి పాత్రలు ముగిశాయి. నేనెన్నిసార్లు బ్రతిమిలాడినా నా భార్య ఇండియా రానంటే రానని పట్టు పట్టుక్కూర్చుంది. చివరికి ఇక్కడికి రాకుండా అక్కడే కన్నుమూసింది'' వేదాంతిలా అన్నారు భరద్వాజ్.

"ఇప్పుడు చెప్పండి. తరాలు కూర్చుని తిన్నా తరగనంత సంపద ఉంది. కానీ సుఖమేది? చాలా ఒంటరివారయ్యారు. అందుచేతనే ఇక్కడ ఉంటే ఆయనకు సుఖం, శాంతి, తృప్తి లభిస్తాయన్న నమ్మకంతో పట్టుబట్టి ఇక్కడే ఉండిపోదామని తీసుకువచ్చాను'' అని భార్గవి చెబుతూంటే ఆమెకేసి ఎంతో ప్రేమగా చూశారు భరద్వాజ్.

ఆ ప్రేమలోని ఆర్ద్రత అందరికీ అర్థమయ్యేది కాదు.

"భరద్వాజ్‌గారూ! మీకు సంతానం లేదని చెప్పుకునేవారు మరి... అబ్బాయి, కోడలు... అంటూంది ఈ డాక్టరమ్మ. ఇంతకీ ఈమెవరు?'' కొద్ది సంవత్సరాల క్రితమే అక్కడకొచ్చి రంగనాథస్వామి వారి ఆలయంలో అర్చకులుగా ఉన్న స్వామివారు అడిగారు.

"ఆయన అలా అడిగినందుకు అపార్థం చేసుకోకండి. వారీమధ్యనే వచ్చారు కనుక అన్ని విషయాలు తెలియవు'' రామచంద్రయ్యగారు సర్దబోయారు.

"అబ్బే అడగడంలో ఎంతమాత్రం తప్పులేదు. అప్పట్లో వారిక్కడ లేరు. కానీ మీకు తెలుసనుకుంటాను''

"మీకు జ్ఞాపకం ఉందా రామచంద్రయ్యగారూ ముప్పై సంవత్సరాలనాడు ఒక వర్షం కురిసిన రాత్రి వీధిలో పెద్ద గొడవ జరిగింది. తాగిన మైకంలో ఎవరో పెద్దపెద్దగా కేకలు వేస్తున్నారు.

"నేను వెళ్ళను బాబా వెళ్ళను'' అంటూ ఒక చిన్న పిల్ల అతని కాళ్ళకి చుట్టుకుని ఏడుస్తూంది. ఆ గొడవ విని అందరితోపాటు టార్చి తీసుకుని నేనూ బైటికొచ్చాను. అప్పుడొక వ్యక్తి ఐదారేళ్ల పాపని ఎవరికో రెండు వందలకి అమ్మేసినట్టు, ఆ కొనుక్కున్నవాడితో వెళ్లమంటే ఆ పిల్ల వెళ్లనని తండ్రి కాళ్ళు పట్టుకుని ఏడుస్తూండడం మనందరం చూశాం. సంతలో పశువుని అమ్మినట్లు ఆ పాపని అమ్మడం నాకు చాలా బాధ కలిగించింది. పిచ్చి కోపం కూడా వచ్చింది.

రెండడుగులు ముందుకు వేసి "నీకు కావలసింది డబ్బే కదా! అది నేనిస్తాను. ఈ పాపను నాకిచ్చెయ్యి నేను పెంచుకుంటాను. రెండు వందలు కాదు, రెండువేలిస్తారు. మళ్లీ ఈ పరిసరాల్లో కనబడ్డావంటే తోళ్ళొలిపిస్తాను. రా.. నాతో'' అని తీసుకెళ్ళి రెండు వేలిచ్చి పంపించాను.

చీకటిలో అంత బాగా కనిపించలేదు పాప. మరునాటి ఉదయం చూసి ఆశ్చర్యపోయాను.

పచ్చని బంగారుఛాయ, పెద్దకళ్ళు, చురుకైన చూపులు, చిన్నతనంలోనే చేదు అనుభవాలు రుచి చూసినందు వల్ల ఏర్పడిన నిర్లిప్తత. పాప నేననుకున్నట్టు మామూలు పిల్లకాదేమో అనిపించింది. నా అంచనా నిజమేనని తేలింది కొన్నాళ్ళ తరువాత.

ఒకసారి చెబితే చాలు మరువన్న మాటలేని ఏకసంథాగ్రాహి ఆ పాప. మేం విదేశాలకు వెళ్ళిపోయిన తర్వాత మాకొక అబ్బాయి పుట్టాడు. చదువుల్లో పాపదే పైచేయి.

ఆ విధంగా పాప పుణ్యమా అని మాకు తల్లిదండ్రులమయ్యే భాగ్యం కలిగింది. ఆనాటి బిజిలీయే ఈనాటి డాక్టర్ భార్గవి''

వింటున్న వారంతా అలాగే ఉండిపోయారు. ఒక సామాన్య బాలిక ఇంత ఉన్నతస్థితికి చేరుకోవడం, ఇంత గొప్ప భావాలు కలిగి ఉండడం వారిని

అబ్బుర పరచింది.

"అన్నీ నేర్చుకుంది. కానీ బాబా అన్న పిలుపు మాత్రం మారలేదు. ఇప్పటికీ నన్ను బాబా అనే పిలుస్తుంది" నవ్వుతూ ముగించారు భరద్వాజ్‌గారు.

భార్గవి తన వాక్ప్రవాహాన్ని కొనసాగించింది.

"నాతో కలిసి పనిచేయడానికి వివిధ దేశాలకు చెందిన ఆరుగురు డాక్టర్లు సహృదయంతో అంగీకరించారు. నిజానికి నా ఊహలకి, ఉద్దేశ్యాలకి ఊపిరిపోసింది వారే.

వారికి నేనెంతైనా రుణపడ్డాను. ఇక్కడ ఒక పెద్ద హాస్పిటల్ కట్టించాలని మా ఉద్దేశ్యం. హైస్కూల్ ఉంది కనుక ఒక జూనియర్ కాలేజీ ప్రారంభించి క్రమంగా డిగ్రీ కాలేజ్ కూడా స్థాపించాలని సంకల్పం. పనుల వత్తిడి వల్ల వృద్ధులను సరిగ్గా చూసుకోలేని వాళ్ళు నానాటికీ పెరిగిపోతున్నారు. అటువంటి నిస్సహాయులైన వయో వృద్ధుల కోసం ఒక వసతిగృహం కూడా ఏర్పాటు చేయాలన్నది మా దృఢ నిశ్చయం.

ఇక్కడివారు ఎట్టి పరిస్థితిల్లో, ఏ అవసరానికీ పొరుగూళ్ళకు పరుగెత్తకూడదన్నది మా భావన.

ఇక్కడికొచ్చేముందు నా సహోద్యోగులంతా కొంతవరకూ తెలుగు భాష నేర్చుకున్నారు కూడా. రోగులతో మాట్లాడడానికి, వారికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజెప్పడానికి ఇదెంతగానో తోడ్పడుతుంది.

మేమంతా ఇన్నాళ్లుగా ఆర్జించిన ధనమంతా వెచ్చించి అనుకున్నది సాధించి తీరాలని గట్టి పట్టుదలతో ముందడుగు వేస్తున్నాను. భవనాలు కట్టడానికి కావలసిన స్థలం మా బాబా ఇస్తారు. మేమంతా కలిసి ఎనభై శాతం ఖర్చు పెడతాం.

మీరంతా ఇరవై శాతం ఖర్చు పెట్టవలసి ఉంటుంది. ఒకవేళ మీరందుకు ఇష్టపడక పోయినా మేం తలపెట్టిన కార్యం మాత్రం ఆగదు. అనుకున్నది తప్పక ఆచరిస్తాం"

ఏకబిగిన మాట్లాడుతున్న భార్గవిని చూసి ఆమె పట్టుదల ఎటువంటిదో పెద్దలు అంచనా వెయ్యగలిగారు. సంతోషించారు కూడా.

సాయంకాలం దాకా చాలా విషయాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. పెద్దలంతా వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోయారు. ఆ రాత్రి పడుకునేముందు భరద్వాజ్‌గారు భార్గవిని అడిగారు "ఇరవై శాతం ఖర్చు వాళ్లని భరించమని ఎందుకన్నావమ్మా! మనకున్నది చాలదా?"

"అదికాదు బాబా! పెట్టుబడిలో కొంతభాగం వారిదైనప్పుడు వారికి బాధ్యత ఉంటుంది. చిత్తశుద్ధితో కార్యక్రమాల్లో పాల్గొంటారు బాగోగులు పరిశీలిస్తారు. అలా కాకుండా మొత్తం మనమే పెట్టుకుంటే అలా వచ్చినదాని విలువ తెలియదు.

అందుకే అలా అన్నాను. అంతేకాదు బాబా! మేమనుకున్న సంస్థల్లో పని చేసేవారెవరికీ జీతాలంటూ ఉండవు. వారి కుటుంబపు అవసరాలు మాత్రం ఏ లోటూలేకుండా తీరుతాయి. అంకితభావంతో పనిచేసేవారికి మాత్రమే ఈ సంస్థల్లో స్థానం లభిస్తుంది.

భగవంతుడు మనకు రెండుచేతులిచ్చింది ఒకదానితో సంపాదించుకున్న దానితో జీవించమని, రెండవదానితో సంపాదించిన దానితో ఇతరులకు సాయపడమని, ముఖ్యంగా బిజిలీ లాంటి వారి బ్రతుకు బుగ్గిపాలు కాకుండా కాపాడమని అన్న విషయం అందరికీ అవగతం కావాలి. అప్పుడే దేశంలో సుఖశాంతులేర్పడతాయి"

"అంతా బాగానే ఉంది. మరి నీ జీవితం గురించి ఏం నిర్ణయించుకున్నావ్?"

"చాలా బాగుంది. రోజంతా జరిగిన చర్చలు విని మళ్ళీ ఈ ప్రశ్నేమిటి? అదే నా జీవితం.

అయినా మన చేతిలో ఏముంది బాబా? ఎక్కడో కొట్టుకుపోవలసిన నా జీవననౌకను ఆదుకున్నారు. నాకు చక్కని జీవితాన్నిచ్చారు. మిమ్మల్ని విడిచి మీ ఈ భార్గవి బ్రతకలేదు బాబా!"

భరద్వాజ్‌గారికి ఏమిటో తెలియని ఆనందం కలిగింది. కట్టుకున్న భార్య కన్నబిడ్డ కాలగర్భంలో కలిసిపోయారు.

అనుకోని పరిస్థితుల్లో పసిపిల్లగా తన పంచన చేరిన బిజిలీ, భార్గవియై తనని కంటికిరెప్పలా కాపాడుతూంది.

కన్నతల్లినే మరిపిస్తోంది. నిజంగా జన్మనిచ్చిన తల్లి, పుట్టి పెరిగిన ప్రదేశం ఎంత మహిమ గలదో! అందుకే కాబోలు పెద్దలు 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అన్నారు.

చాలారోజుల తర్వాత ప్రశాంతంగా, హాయిగా ఉన్నట్లనిపించింది.

ఆ రాత్రి భరద్వాజ్ నిద్రమాత్ర అవసరం లేకుండా నిశ్చింతగా నిద్రపోయారు.

★



## ఆత్మవిశ్వాసం

కొన్ని సీన్స్‌లో నటించాలంటే ఎంతో ఇబ్బందిపడతారు తారలు. అందుకే మనమీద మనకు నమ్మకం ఉంటే అలాంటివేవీ మనల్ని బాధించవు అంటోంది బెంగాలీ రసగుల్లా బిపాషా బసు. 'సినిమాల్లో కొన్ని సీన్స్‌లో నటించడం కష్టంగా ఉన్నా అవి తప్పవు కాబట్టి ఏదోలా వాటిని పూర్తిచేస్తాం. అందులోనూ లవ్ సీన్స్ అంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. కొన్ని సీన్స్‌ని ఛాలెంజింగ్‌గా తీసుకుంటే కాన్ఫిడెంట్‌గా చేయగలుగుతాం' అంటోంది బిపాషా. బిప్ ఇంతకీ ఆ సీన్స్ ఏమిటంట!

